సూర్య
తెలుగు దినపత్రిక
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
16 ఆదివారం, జూన్ 2024 పేజీలు: 08



ఎమ్మెల్యే షాజహాన్ బాషాని కలిసిన సూర్యదినపత్రిక ఆర్.ఎం.నాగరాజు, కడప, అన్నమయ్య ఉమ్మడి జిల్లా బ్యూరో ఇన్‌చార్జి ముకుంద రంగయ్య, మదనపల్లి ఆర్సి ఇన్‌చార్జ్ సి.శ్రీనివాసులు,పాత్రికేయులు ఈశ్వర్ రెడ్డి,చంద్రశేఖర్,బాలనాగులు కలిసి ఎమ్మెల్యేని శాలువాతో ఘనంగా సన్మానించారు.

# మంత్రి మండిపల్లికి ఘన స్వాగతం

## రాష్ట్ర రవాణా, యువజన మరియు క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కి అడుగడుగునా నీరాజనం



రాయచోటి, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, యువజన మరియు క్రీడా శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శనివారం మొదటిసారిగా విచ్చేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులకు గువ్వలచెరువు ఘాట్ దగ్గర నుంచి ప్రజలు విశేష సంఖ్యలో రోడ్డు ఇరువైపులా బారులు తీరి మంత్రికి ఘన స్వాగతం పలికారు. గువ్వల చెరువు నందు క్రేన్ ద్వారా భారీ గజమాలతో ప్రజలు స్వాగతించారు. ఇసుక వేస్తే రాలనంత జనం హాజరై డప్పు వాయిద్యాలు, బాణాసంచా పేలుళ్లతో గువ్వల చెరువు, కొత్తరోడ్డు, నారాయణపురం, నీలకంఠరావుపేట, రామాపురం, గంగనేరు, కొండవాండ్లపల్లె, చిట్లూరు, బండపల్లె, బిట్స్ కళాశాల, రింగ్ రోడ్డు, మీదుగా రాయచోటి పట్టణంలో భారీ ర్యాలీ ద్వారా మంత్రివర్యులు పార్టీ కార్యాలయం చేరుకున్నారు. రామాపురం ప్రజలు రెండు భారీ క్రైన్ ల ద్వారా గజమాలతో మంత్రివర్యులకు స్వాగతం పలికారు. అదేవిధంగా రోడ్డు కిరువైపులా ప్రజలు ఊరూరా నిలబడి బొకేలు, పూలమాలతో మంత్రికి స్వాగతం పలుకుగా ప్రతి ఒక్కరినీ మంత్రి చిరునవ్వుతో నమస్కారం చేస్తూ పేరుపేరునా పలకరిస్తూ ప్రజలకు అభివాదం చేశారు. గతంలో ఎన్నడూ ఎప్పుడూ చూడని విధంగా గువ్వల చెరువు ఘాటు నుంచి రాయచోటి టిడిపి కార్యాలయం వరకు ర్యాలీ ద్వారా ప్రజలు రావడంతో బస్సులో వెళ్లే ప్రయాణికులు ప్రజలకు, మంత్రివర్యులకు చేతులు ఊపుతూ ప్రయాణికులు తమ ఆనందం వ్యక్తం చేశారు. గువ్వలచెరువు ఘాట్ నుంచి రాయచోటి రింగ్ రోడ్డు వరకు భారీ సంఖ్యలో ప్రజలు మంత్రివర్యులను చూసేందుకు వాహనాలలో తరలి వచ్చారు. అదేవిధంగా మాసాపేట సమీపంలో టిడిపి నాయకులు డాక్టర్ విద్యాధర్ ఆధ్వర్యంలో మంత్రికి ఘన స్వాగతం పలికారు. పెట్రోలు బంకు, బంగ్లా సమీపంలో ప్రజలు భారీగా రోడ్డు ఇరువైపులా చేరి మంత్రికి స్వాగతం పలికారు. అనంతరం ఎస్ఎన్ కాలనీలోని మంత్రి కార్యాలయానికి చేరడంతో ఇసుక వేస్తే రాళ్లు అంత మంది జనం వచ్చి మంత్రికి ఘన స్వాగతం పలికారు.

## ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి

### మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: పులివెందుల పట్టణంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో శనివారం మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవిని నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి తమ ప్రాంతం లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఆయనకు వివరించి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రజలు ఇప్పటికీ పలుచోట్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అటువంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి సమూల మార్పులు చేస్తామని రాబోయే ఐదేళ్లు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకునే విధంగా అధికారులను సమాయత్తం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలేరమ్మ జాతరలో టిడిపి ఇన్‌చార్జి ముక్కా రూపానంద రెడ్డి



ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: ఓబులవారిపల్లి మండలం ఎల్లాయపల్లి పంచాయతీ అప్ప గుంటపల్లి గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు పోలేరమ్మ జాతరలో రైల్వే కోడూరు టిడిపి ఇంచార్జ్ ముక్కారూపానంద రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో సింగమాల మల్లికార్జున రెడ్డి బత్తిన వేణుగోపాల్ రెడ్డి ముక్కా రజనీకాంత్ రెడ్డి శ్రీధర్ రెడ్డి ఆకేపాటి ప్రతాపరెడ్డి జయరామయ్య వెంకటరమణారెడ్డి టి రాజా పాల్గొన్నారు.

## బక్రీద్ పండుగను మత సామరస్యంతో జరుపుకోవాలి

### కడప డిఎస్పీ ఎం.డి షరీఫ్



కడప క్రైం మేజర్ న్యూస్ : కడప నగరం మత సామరస్యానికి ప్రతీక అని, ఈ నెల 17 న బక్రీద్ పండుగ సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రశాంత వాతారణంలో సంతోషంగా జరుపుకోవాలని కడప డిఎస్పీ ఎం.డి షరీఫ్ తెలిపారు. ఏదైనా సమస్య వస్తే నోడల్ ఆఫీసర్ కు లేదా సంబంధిత స్టేషన్ పోలీసు అధికారి దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. బక్రీద్ పండుగ ను అన్ని మతాల వారు పరస్పరం సహకరించుకుని సోదర భావంతో జరుపుకోవాలన్నా రు. సబ్ డివిజన్ పరిధిలో అన్ని భద్రతా ఏర్పాట్లు చేపట్టామని డి ఎస్ పి తెలిపారు ముస్లిం సోదరులకు డి ఎస్ పి ఎం.డి షరీఫ్ బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.

# సమస్యల సత్వర పరిష్కారానికి చొరవ చూపాలి

## - ప్రజాసేవకు అధికారులు పునరంకితం కావాలి

## - సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆదేశం





మదనపల్లె,మేజర్ న్యూస్ : సమస్యల సత్వర పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలని, తద్వారా ప్రజాసేవకు పునరంకితం కావాలని మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా అధికారులను ఆదేశించారు.శనివారం పట్టణంలోని ఎన్.వి.ఆర్ కళ్యాణమండపం నందు అన్ని మండలాలకు సంబంధించిన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వృత్తిలో సిఫారసులు,బంధుప్రీతిని పక్కనపెట్టి ప్రజలకు నిజమైన సేవకులుగా పనిచేయాలన్నారు.ప్రజా సమస్యలను ఓపికగా ఆలకించి,వాటిని పరిష్కరించడం ద్వారా ప్రభుత్వంపై నమ్మకాన్ని పెంచాలన్నారు. ముఖ్యంగా విద్య,వైద్యం,వ్యవసాయం, విద్యుత్తు, రోడ్డు రవాణా, ఉద్యానవన, హౌసింగ్, ఐసిడిఎస్, రెవెన్యూ, నీటిపారుదల పంచాయతీరాజ్,ఆర్ డబ్ల్యూఎస్ మరియు అన్నిశాఖలలో పెండింగులో ఉన్న పనులను సత్వరమే చేపట్టాలన్నారు. మదన పల్లి మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలన్నారు. రాజకీయ ఒత్తిళ్లు,ఇతర సిఫార సులకు ప్రాధాన్యతను ఇవ్వవద్దన్నారు. మదనపల్లి పట్టణ శివారు ప్రాంతాలలో మరియు ప్రభుత్వం మంజూరు చేసిన హౌసింగ్ కాలనీలలో ఆక్రమణలు అధికమయ్యాయని, పోలీస్ శాఖ సహాయం తో రెవెన్యూ అధికారులు భూకబ్జాదారుల భరతం పట్టాలని సూచించారు. అధికారులకు ఎటువంటి ఇబ్బంది వచ్చిన తనను నేరుగా సంప్రదించవచ్చు నన్నారు. నిరం తరం ప్రజలకు అందుబాటులో ఉండి వారి శ్రేయస్సుకు పని చేయాలన్నారు. అందరం కలిసికట్టుగా పనిచేసి నియోజకవర్గ సమగ్ర అభి వృద్ధికి కృషి చేద్దా మని ఆయన అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారిణి నాగమల్లేశ్వరి, తహసీల్దార్ రమాదేవి, మునిసిపల్ కమిషనర్ ప్రమీల, వాటర్ షెడ్ అధికారిణి దీక్షా కుమారి, వ్యవసాయశాఖ ఏడి శివ శంకర్, సీడిపిఓ సుజాత,మదనపల్లి ఎంపీడీవో భాను ప్రసాద్, ఏఓలు నాగ ప్రసాద్, మురళీ మోహన్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బత్యాలని కలసిన వివిధ శాఖల అధికారులు, కూటమి నేతలు



రాజంపేట మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం రైల్వేకోడూరు జనసేన అభ్యర్థి అరవ శ్రీధర్, తిరుపతి జనసేన అసెంబ్లీ అభ్యర్థి అరణి శ్రీనివాసులు విజయానికి విశేషంగా కృషిచేసిన మాజీ ఎమ్మెల్సీ, తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్‌రాయుడుని శనివారం రాజంపేట, రైల్వేకోడూరు, తిరుపతి ప్రాంతాలలోని వివిధ శాఖలకు చెందిన పలువురు ఉన్నత అధికారులు, కూట మి నేతలు రైల్వేకోడూరులోని బత్యాల నివాసానికి పెద్ద ఎత్తున చేరుకుని ఆయన్ను కలసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పూల మాలలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. చంద్రబాబు నాయుడు గారు ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మేరకు తొలి పంచ సంతకాలు చేసినందుకు బత్యాలకు మిఠాయిలు తినిపించి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో పలు శాఖల అధికారులు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూము కబ్జా చేసిన వారిపైచర్యలు తీసుకోవాలి

బద్వేలు మేజర్ న్యూస్: శనివారం ఉదయం 10 గంటలకి బద్వేలులో సిఐటీయు కార్యాలయం నందు సిపిఎం రూరల్ నాయకుల విలేకరుల సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బద్వేల్ సిపిఎం రూరల్ కన్వీనర్ డి.వెంకటేష్ నాయకుడు ఇ.రమణ మాట్లాడుతూ. బద్వేలో నాలుగు మండలా లో భూ కబ్జాదారులు ఇష్టానుసారంగా పెట్రేగి పోతున్నారని వారన్నారు.దీంట్లో ప్రధానంగా అట్లూరు మండలంలో నల్లాయపల్లె పొలంలో 40సర్వేనెంబర్ లో 445 ఎకరాలు పొలం గోపవరం మండలంలో రెవెన్యూ పొలం సర్వేనెంబర్ 16.29 లో4. ఎకరాల 50 సెంట్లు.9.77 3ఎకరాలు బి.కోడూరు మండలం కాముకుంట రెవెన్యూ పొలం సర్వే నెంబర్ 108లో 3 మూడు ఎకరాలు మరియు 280 ఎకరాలు బద్వేలు రూరల్ సి. కొత్తపల్లె రెవిన్యూ పొలం సర్వే నెంబర్ 1 నుండి 90 వరకు దాదాపు 70 ఎకరాలు ప్రభుత్వ భూమిని అనేక మందిని ఆక్రమించుకొని ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా దొంగ డిపారులు తయారు చేపించుకొని అనుభవంలో పెట్టుకునే వారిపై కేసులు పెట్టి ప్రభుత్వ భూమిలలో హెచ్చరిక బోర్డులు వేసి ఆ భూమిని పేదలకు పంచాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో సిపిఎం నాయకులు దుర్గమ్మ సుభద్రమ్మ రవిచంద్ర పాల్గొన్నారు

# వృద్ధులపై వేధింపులు, దాడులను అరికట్టాలి

### సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు విజ్ఞప్తి



మదనపల్లె, మేజర్ న్యూస్ : సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో ప్రపంచ వృద్ధుల వేధింపుల నివారణ అవగాహన దినోత్సవాన్ని రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.ముని గోపాల కృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. శని వారం స్థానిక జిఆర్టి హైస్కూల్ నందు సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ వృద్ధుల వేధింపుల నివారణ అవగాహన దినోత్స వాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మునిగోపాలకృష్ణ మాట్లా డుతూ 2006 జూన్ 15వ తేదిన ప్రపంచ వృద్ధుల వేధింపుల నివారణ అవగాహన దినోత్సవాన్ని నిర్వహించి సీనియర్ సిటిజన్స్ ను చైతన్య పరిచారు. అలాగే రోజురోజుకు తరిగి పోతున్న మానవ విలువలు, నైతిక విలువలు, కుటుంబ బాంధవ్యాలను మరుగనపడటం,ఆధునిక జీవన శైలితో వృద్ధతరం సేవలను యువతరం విస్మరించడం వలన వేదింపులకు కారణాలవు తున్నాయిని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందులో ప్రధానంగా శారీరక, మానసిక వేదింపులు,నిర్లక్ష్యం చేయడం,లైంగిక వేదింపులు,హక్కుల ఉల్లం ఘన వేదింపులు, పద్ధతి ప్రకారం వేదించడం వంటివి కొనసాగుతున్నాయిన్నారు. కావున జూన్ 15న ప్రపంచ వయోవృద్ధుల వేధింపుల నివారణపైన అవగా హన కల్పించి చైతన్యపరిచారు.మానవ విలువలు పెంపొందిం చాలని,వృద్ధుల కోసం రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు, ఐకరాజ్య సమితి కృషి చేయాలని కోరారు.సీనియర్ సిటిజన్స్ అసోషియేషన్ సేవలను ప్రభుత్వాలు గుర్తించి సహయ సహకాలందించాలని కోరారు.ప్రచార సాధనాల ద్వారా యువతకు వృద్ధుల వేధింపులపై అవగాహన కల్పించడంతోపాటు వృద్దుల అనుభవాలను, సేవలను సమాజం ఉపయోగించుకోవాలన్నారు. కుటుంబ వ్యవస్థ ను పటిష్ట పరచి ఐక్యరాజ్యసమితి ప్రపంచ వ్యాప్తంగా వయోవృద్ధులను వేదించడం మరియు నిర్లక్ష్యం చేయడాన్ని గుర్తించిందన్నారు.స్వచ్ఛంద సంస్థలు,వృద్ధుల సంఘాలు ప్రజలను చైతన్య పరచి పాఠశాల స్థాయి నుండి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో అసోసి యేషన్ కార్యదర్శి కరుణాకర్, కోశాధికారి ఉస్మాన్‌సాహెబ్, ఉపాధ్యక్షులు శకుంతలమ్మ, సలహాదారులు ప్రొఫసర్ శ్రీనివాసులు, డాక్టర్ గొల్లపూడి తిరుపతి రావు, ప్రభాకర మూర్తి, ఆర్గనైజర్ కృష్ణమూర్తి, ఏన్.వి.నాయుడు, రామ చంద్రయ్య, నాగరాజ, జయన్న, కృష్ణ కుమార్, కాంతమ్మ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన మైనారిటీ నాయకులు



చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికలలో జనసేన అభ్యర్థి అరవ శ్రీధర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలుపొందడంతో నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలలో వర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి ఎమ్మెల్యే విజయం సాధించడంలో ముక్కా వారి కుటుంబం పాత్ర ముఖ్య భూమిక పోషిస్తుందని చెప్పవచ్చు అలాగే ఆ ఇంటిలో ప్రతి ఒక్కరూ కూడా మొక్క రూపనంద్ రెడ్డిని మొదలుకొని ముక్కారూపానంద రెడ్డి సతీమణి వారి కుమారులు కోడళ్ళు చేసిన కృషికి దక్కిన ఫలితంగా ప్రజలు చర్చించుకుంటున్నారు నేడు ఎమ్మెల్యే ని కలవడానికి ఆ ఇంటికి వెళ్లిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా పలకరించి వారి యోగక్షేమాలు అడిగి వారికి భోజన వసతి కల్పించడంతో కార్యకర్తలలో ఆనంద ఉత్సవాలు వ్యక్తం అవుతున్నాయి ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలవడానికి కార్యకర్తలు నాయకులు భారీ సంఖ్యలో హాజరు కావడం జరుగుతుంది చిట్వేలి మండలంలోని మైనారిటీ నాయకులు మరియు చిట్వేలి రాజకీయాలలో యువ సంచలనం రాజుగుంట సర్పంచ్ గుత్తి నరసింహ ఆధ్వర్యంలో మైనారిటీ నాయకులు కలవడం జరిగింది ఎమ్మెల్యేకి శుభాకాంక్షలు తెలియజేయడం కూడా జరిగింది ఎమ్మెల్యే శ్రీధర్ మాట్లాడుతూ చిట్వేలలో తన విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశాడు ముఖ్యంగా యువ నాయకులు రాజు గుంట సర్పంచ్ నరసింహ ఎంపిటిసి నాగార్జున చిట్వేలి మండలంలో అన్ని గ్రామా లలో సుడిగాలి పర్యటనలు చేసిన కార్యకర్తలను పార్టీ అనుకూలంగా మలచడంలో విజయం సాధించారు ఎవరికి కూడా హాని చేయని మనస్తత్వం సహాయం చేయడమే వారికి తెలుసు అలాగే జనసేన నాయకులు మాదాసి నరసింహ కేకే చౌదరి లాంటి నాయకుడు కూడా విజయంలో కీలకపాత్ర పోషించారని ప్రజలు చర్చించుకుంటున్నారు ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు షబ్బీర్ కువైట్ఎన్ఆర్ఐ మైనారిటీ నాయకులు షఫీ అడ్వకేట్ మస్తాన్ పాల్గొనడం జరిగింది

# యువతకు చైతన్య స్ఫూర్తి శ్రీశ్రీ రచనలు : డివైఎఫ్ఐ



బద్వేలు మేజర్ న్యూస్: తన రచనలతో సమాజ మార్పుకు శ్రీకారం చుట్టి శ్రామిక వర్గం పై ఆయన రచనలు యువతను కదిలించే శక్తి ఆయన కవిత్వం నిత్యం రగిలే నిప్పు కనికలు ఆయన రచనలు అని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని తెలిపారు. శ్రీశ్రీ వర్ధంతి సందర్భంగా బద్వేలు పట్టణంలో స్థానిక సుందరయ్య భవనం నందు డివైఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శ్రీశ్రీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ శ్రీశ్రీ రచనలు ఉత్తేజభరితంగా సమాజంకు అణునిత్యంగా వుంటాయని అన్నారు శ్రామిక వర్గానికి దగ్గరగా ఆయన రచనలు వుంటాయని అన్నారు ముఖ్యంగా యువతను కదిలించే విధంగా ఆయన కవిత్వాలు వుంటాయని అన్నారు అందుకే ఆయనను విప్లవ కవి అని కూడా అంటుంటారు అన్నారు.ఆయన రచనలలో మైలురాయి అయిన మహాప్రస్థానంచేరగని ముద్ర అన్నారు. నేను సైతం ప్రపంచాగ్నికి సమిధనొక్కటి ఆహుతిచ్చాను అనే మాటలు రచనలలో తూటాల లెక్క వుండేవి అన్నారు నేడు ఆయనను ఆయన రచనను ప్రతి యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలి అన్నారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ బద్వేలు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్. కె.మస్తాన్ షరీఫ్, గంగనపల్లి నాగార్జున,ఎస్.ప్రవీణ్ కుమార్ పి.యువరాజ్ మంద నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# తహశీల్దార్ కార్యాలయ పరిసరాలు అపరిశుభ్రతకు నిలయం



చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలంలో మండల కార్యాలయాల సముదాయం ప్రజలకు చాలా ఉపయోగకరంగా ఉంది అందులో సందేహమే లేదు కొన్ని ప్రభుత్వ కార్యాలయాలు పరిశుభ్రతకు ప్రాముఖ్యత ఇస్తూ పరిస లారాను ఎలాంటి అపరిశుభ్రత లేకుండా ఉంచడం జరుగుతుంది కానీ సాక్షాత్తు మండల తాసిల్దార్ కార్యాలయము వెనక భాగము పూర్తిగా పెరిగిన కంపచెట్లతో అపరిశుభ్రతకు పరాకాష్టగా ఉన్నప్పటికీ కూడా కార్యాలయ అధికారులు మాకు సంబంధం లేదు అన్న రీతిలో వ్యవహరించడం తీవ్ర విమర్శలకు తావిస్తుంది తమ పని చేసే కార్యాలయాలు కొంత మంది అధికారులు దేవాలయాలుగా చూసుకుంటారు తమకు ఆ కార్యాలయాలతో అంతటి ప్రాముఖ్యత ఇస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటారు విచి త్రం చిట్వేలితాసిల్దార్ కార్యాలయంలో పనిచేసే సిబ్బంది ఎవరో వస్తారు చేస్తారు అన్న రీతిలో ఉన్నారే కానీ కార్యాలయం పరిశుభ్రంగా ఉంచుకోవాలి అన్న ఆలోచన కూడా లేకపోవడం బాధాకరమని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఏది ఏమైనప్పటికీ ఖచ్చితంగా మండల స్థాయి అధికారులు పరిశుభ్రతకు ప్రాముఖ్యత ఇస్తూ తాసిల్దార్ కార్యాలయ చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డిమాండ్ చేస్తున్నారు

# నేడు ఎగువ గిండిగంగమ్మ జాతర



తంబళ్లపల్లె,మేజర్ న్యూస్: తంబళ్లపల్లె మండలం గోపిదిన్నె పంచాయతీ గోపి దీన్ని చెరువు మొరవలో కొలువు దీరిన ఎగువ గిండి గంగమ్మ జాతర ఆదివారం వైభవంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ విష యమై శనివారం ఎగువ గిండి గంగమ్మ తల్లి విగ్రహానికి ప్రత్యేక పుష్పాలంకరణ, అర్చనలు, అభిషేకాలు, ధూప దీప నైవేద్యాలు సమర్పించి అనంతరం పంచాయతీలోని చెరువు ముందర పల్లి, ఎర్రగుండ్లపల్లి, బోడ్రెడ్డి వారి కోట, జల్లావాండ్లపల్లి, కేబి తాండ, గోపి దిన్నె గ్రామాలలో ఊరేగింపు నిర్వహిం చారు. ఈ సందర్భంగా అమ్మవారికి స్థానిక ప్రజలు అడుగడుగునా మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. ఆదివారం రాత్రి జాతర సందర్భంగా చాందిని బండ్ల మెరువణులు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

## తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ కార్యనిర్వహాక అధ్యక్షులుగా బ్రహ్మశ్రీ డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి





మదనపల్లె,మేజర్ న్యూస్ : తెలుగు వెలుగు సాహితి వేదిక జాతీయ కార్య నిర్వహక అధ్యక్షులుగా బ్రహ్మశ్రీ డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారిని ప్రకటించారు. ఇప్పటి వరకు తెలుగు వెలుగు సాహితీ వేదిక రాష్ట్ర అధ్యక్షులుగా కొనసాగిన అప్పినపల్లి భాస్కరాచారి పదవీ కాలం ముగియడంతో జాతీయ కార్యవర్గంలో చోటు కల్పిస్తూ కార్యవర్గాన్ని ప్రకటించారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి గా లింగాల యుగం ధర్ ఆచారిని భాస్కరాచారి నియమించడం జరిగింది. ఈ సందర్భంగా అప్పినపల్లి భాస్కరాచారి మాట్లాడుతూ తెలుగు వెలుగు సాహితీ వేదిక రాష్ట్ర, జాతీయ కమిటీలకు ఎంపికైన సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతోపాటు జాతీయ స్థాయిలోను తెలుగు వెలుగు సాహితీ వేదిక కార్యక్రమాలు మరింత సమర్ధవంతంగా నిర్వహించాలని కోరారు.

# కూరగాయల వారపు సంత వేలం



ములకలచెరువు, మేజర్ న్యూస్: ములకలచెరువు మండలంలోని బుర కాయల కోట పంచాయతీ వారపు సంతకు ఎంపీడీవో పోలప్ప ఆధ్వర్యం లో శనివారం బహిరంగ వేలంపాట నిర్వహించారు. ఇందులో భాగంగా కూరగాయల వారపు సంత వేలం పాటను అదే గ్రామనికి చెందిన ఏ.విశ్వ నాథ్ నాయుడు రూ.96700 వేల రూపాయలకు వేలంలో సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో పోలప్ప మాట్లాడుతూ కార్యక్రమంలో ఈఓపిఆర్డి, సెక్రటరీ ఆజాద్ స్థానిక సర్పంచ్ విజయలక్ష్మి, ఉప సర్పంచ్, ఎంపీటీసీ, ప్రజలు పాల్గొన్నారు.

# హెూంమంత్రి పదవిపై మాదిగల హర్షం



ములకలచెరువు,మేజర్ న్యూస్ : ములకలచెరువు మండలం పాత ములకల చెరువు గ్రామంలో ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు.ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలుపొంది హెూం మంత్రిగా పదవి స్వీకరించిన వంగలపూడి అనిత పదవిపై మాదిగలు హర్షం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్ర బాబు నాయుడు వంగలపూడి అనితకు హెూమ్ మినిస్టర్ పదవి కట్టబెట్టారు. దీంతో మంత్రివర్గంలో ఒక ఎస్సీ మాదిగ ఎమ్మెల్యే కు అత్యుత్తమ స్థాయి పదవి దక్కడంతో అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ నాయకులు విజయ్ కుమార్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో భాగంగా తెలుగుదేశం పార్టీకి ఎమ్మార్పీఎస్ పూర్తిస్థాయిలో మద్దతునిచ్చి మాదిగల ఓట్లు ఎన్డీఏ కూటమికి వేయడం జరిగింది. దీంతో ఎన్డీఏ కూటమి అత్యధిక మెజారిటీతో ఎక్కువ స్థానాలను కైవసం చేసుకుంది.అయితే మాదిగలు చేసిన సేవలను గుర్తించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాదిగబిడ్డకు రాష్ట్ర స్థాయి మంత్రివర్గ విస్తరణలో హెూం మంత్రి పదవిని కట్టబెట్టి మాదిగల పట్ల విశ్వసనీయతను చాటుకున్నారన్నారు. ఎమ్మార్పీఎస్ తరపున ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడుకి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.రాజంపేట కార్యనిర్వాహక కార్యదర్శి గంగాదేవి, ప్రసాద్, లక్ష్మన్న, ఆదెప్ప, జనసేన నాయకుడు కోటప్ప, విష్ణు గంగాధర, అశోక్, నాగరాజ్, టీ కోటప్ప, శివన్న మహిళలు రమణమ్మ,నరసమ్మ, లక్ష్మీదేవి, అనసూయమ్మ ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పుత్తనవారిపల్లెలో బిజెపి కార్యకర్తల సమావేశం

### మండల అధ్యక్షుడు రామకృష్ణ



పుల్లంపేట మేజర్ న్యూస్: పుల్లంపేట మండలం పుత్త నవారి పల్లెలో బిజెపి కార్యకర్తల సమావేశం ఆదివారం జరగనుందని మండల బిజెపి అధ్యక్షులు గడికోట రామకృష్ణ తెలిపారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ ,నియోజకవర్గ ఇన్చార్జ్ చంగల్ రాజు, పుల్లంపేట మండల అధ్యక్షులు గడికోట రామకృష్ణ, మీనాక్షి సుబ్బరాయుడు, కంబాల శ్రీనివాసులు, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొంటున్నారు అని మండలాధ్యక్షులు గడికోట రామకృష్ణ తెలిపారు. సమావేశంలో భవిష్యత్ కార్య క్రమాలు గురించి అవగాహన కల్పిస్తారన్నారు. సమావేశంలో ప్రతి కార్యకర్త నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు

# స్కిల్ డెవలప్మెంటుపై మిట్స్ విద్యార్థులకు అవగాహన సదస్సు

### – ముఖ్యఅతిథిగా హాజరైన ప్రవీణ్ కుమార్



కురబలకోట,మేజర్ న్యూస్ : అంగళ్లు సమీపంలో గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల)లోని మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం వారు స్కిల్ డెవలప్మెంటుపై విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రవీణ్ కుమార్, రీజినల్ లీడ్, ఆంధ్రప్రదేశ్ అండ్ తెలంగాణ (నాస్కామ్) పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి ప్రస్తుతం ఉన్న టెక్నాలజీపై నైపుణ్యాన్ని పెంపొందిచుకోవాలని, దానికి సరైన శిక్షణను తీసుకోవాలని ఆయన అన్నారు. ప్రస్తుతం ఉన్న ఐటీ కంపెనీలు నియామకాలు చేయడానికి ఈ స్కిల్లపై ప్రాధాన్యతను చూస్తున్నారన్నారు.మినిస్ట్రీ అఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటీ మరియు నాస్కామ్ వారు సంయుక్తంగా ఫ్యూచర్ స్కిల్స్ విత్ ప్రైమ్ అనే కార్యక్రమంతో విద్యార్థులలో నైపుణ్యాలను దేశవ్యాప్తంగా పెంపొందించుటకు అవకాశం కలిపిస్తున్నదని, ఈ శిక్షణలో సర్టిఫికెట్స్ కూడా విద్యార్థులకు అందజేస్తారని, ఈ సదవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్, విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఎస్ఆర్ఐటి కళాశాల, సిఈఎంఎస్‌ల మధ్య అవగాహన ఒప్పందం



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ స్థానిక మండల పరిధిలోని సాయి రాజేశ్వరి ఇన్సట్యూట్ ఆఫ్ టెక్నాలజి ఇంజనీరింగ్ కళాశాలలో విశాఖపట్టణం లోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ మారిటైమ్ అండ్ షిప్ బిల్డింగ్ (సిఈఎంఎస్), ప్రొద్దుటూరు ఎస్సారైటీ కళాశాలల మధ్య ఒక అవగాహన ఒప్పందం కుదిరిందని ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవి తెలిపారు. ఈ ఒప్పందం వలన విద్యార్థులు మరియు అధ్యాపకులు ఇంటర్న్ షిప్ లు, సర్టిఫైడ్ కోర్సులు, స్వల్పకాలిక ప్రాజెక్టులు, వర్క్ షాప్ లు, ప్లేస్మెంట్ సహాయం, ఎఫ్.డి.పి.లు పరిశోధన మరియు, విద్యా కార్యాక్రమాల ద్వారా, ప్రయోజనం పొందుతారని ప్రిన్సిపాల్ వివరించారు. ఈ ఒప్పంద కార్యక్రమంలో సిఈఎంఎస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సేతు మాధవన్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ గోపికృష్ణ శివమ్, కళాశాల ఛైర్మెన్ బసిరెడ్డి రాజేశ్వర రెడ్డి, కార్యదర్శి వీరకల్యాణ్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌ని కలసిన ఎస్ఐ చిన్నపెద్దయ్య



ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: నూతనంగా ఎమ్మెల్యేగా గెలు పొందిన అరవ శ్రీధర్ని రైల్వే కోడూర్ టిడిపి ఇంచార్జ్ ముక్కా రూపానందరెడ్డిని ఓబులవారిపల్లె సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చిన్న పెద్దయ్య కానిస్టేబుల్ కార్తీక్ భాస్కర్ బృందంతో కలసి శాలువాతో రైల్వేకోడూరు శాసనసభ్యులుగా గెలు పొందిన ఆరవ శ్రీధర్‌ని రైల్వేకోడూరు టిడిపి ఇన్చార్జ్ రూపానందరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో ఓబులవారిపల్లి మాజీ మండల అధ్యక్షుడు వెంకటే శ్వరరాజు ఓబులవారిపల్లె మాజీ మండల ఉపాధ్యక్షులు గునీపాటి చెన్నరాయుడు తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షుడు వాసుదేవ రెడ్డి రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కార్యదర్శి సీనియర్ నాయకులు హనుమల గుండం చంద్రమోహన్ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రవి కుమార్ రాజు చలపతి జనసేన నాయకులు జోగినేని మనీ మంగంపేట నాయ కులు పాల్గొన్నారు.

# బత్యాలని కలసిన వివిధ శాఖల అధికారులు, నాయకులు



రైల్వే కోడూరు, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం రైల్వేకోడూరు జనసేన అభ్యర్థి అరవ శ్రీధర్, తిరుపతి జనసేన అసెంబ్లీ అభ్యర్థి అరణి శ్రీనివాసులు విజయానికి విశేషంగా కృషిచేసిన మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు నీ శనివారం నాడు రాజంపేట, రైల్వేకోడూరు, తిరుపతి ప్రాంతాలలోని వివిధ శాఖలకు చెందిన పలువురు ఉన్నత అధికారులు, కూటమి నేతలు రైల్వేకోడూరులోని బత్యాల నివాసానికి పెద్ద ఎత్తున చేరుకుని ఆయన్ని కలసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించారు., చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మేరకు తొలి పంచ సంతకాలు చేసినందుకు బత్యాలకు మిఠాయిలు తినిపించి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ బాధితుడికి ఆర్థిక సహాయం



కడప ఎర్రముక్కపల్లె మేజర్ న్యూస్ : నగరం లోని ఎర్రముక్క పల్లె కంది పాలెంలో క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న మాల సోదరుడికి జై భీమ్ మాల మహా సేన వ్యవస్థాపక అధ్యక్షులు పల్లె కొండు సంపత్ కుమార్, ప్రధాన కార్యదర్శి చైతల్య లు మానవతా దృక్పథంతో రూ 2000ల విలువైన నిత్యావసర సరుకులను ఆ కుటుంబానికి గత శుక్రవారం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇలాంటి వారిని ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు ఇందులో సభ్యులు శ్యాంసన్ తదితరులు పాల్గొన్నారు.

## బిసిఎల్‌డిఎస్‌చే వృద్ధులకు వస్తువులు పంపిణీ




కడప ఏడురోడ్ల మేజర్‌న్యూస్: బ్యాక్ వర్డ్ కమ్యూనిటీ లిటరసీ డెవలప్మెంట్ సొసైటీ(బిసిఎల్‌డి.ఎస్) శామ్ దాసాని ఫౌండేషన్ ద్వారా వచ్చిన డొనేషన్‌తో ఎద్దుల పెద్దశేషమ్మ వృద్ధాశ్రమంలోబి సిఎల్‌డిఎస్ అధ్యక్షులు సిహెచ్ విజయ బాబు కొన్ని రోజులకు సరిపడే సరుకులు, 12 చీరలు, బిస్కెట్లు 60 హ్యాండ్ గ్లోవ్స్, 20 టూత్ పేస్ట్, 16 టూత్ బ్రష్, 6 కొబ్బెర నూనె అవసరమైన వస్తువులు ఇచ్చారు ఈ సందర్భంగా ఆసొసైటీఅధ్యక్షులు విజయ బాబు మాట్లాడుతూ శామ్ దాసాని ఫౌండేషన్ తమ విరాళాల ద్వారా భారత దేశంలోని పేదలకు అవసరమైన సహాయం చేస్తూ ఉంటుందన్నారు ఆ ఫౌం డేషన్ తమకు 2013 నుండి పార్టనర్ గా వుందని, దాంతో తాము కడప నగరంలోని వివిధ ప్రాంతాలలో కోవిడ్ సమయంలో కూడా కరోనా బాధితులకు సహకారాలు అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రమణ రెడ్డి, ఎద్దుల పెద్ద శేషమ్మ వృద్ధాశ్రమం నిర్వాహకులు ఎద్దుల నాగేంద్ర, ఆదరణ షెల్టర్ మేనేజర్ అనూష ఆశ్రమంలోని నలభై మంది వృద్ధులు పాల్గొన్నారు.

# పోలీసు సిబ్బందికి రావలసిన బకాయిలను త్వరగా వచ్చేలా చూస్తాం

### ఎమ్మెల్యే మాధవిరెడ్డి



కడప ఐటిఐ సర్కిల్, మేజర్‌న్యూస్ : ప్రభుత్వం తరపున పోలీస్ సిబ్బందికి రావలసిన అన్ని బకాయిలను తొందరగా వచ్చేలా చూస్తానని కడప శాసనసభ్యురాలు ఆర్ . మాధవి రెడ్డి హామీ ఇచ్చారు. శనివారం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల ఆస్తి ,ప్రాణ రక్షణలో ప్రాణాలను సైతం కోల్పోతున్న పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ఎల్లవేళలా తన వంతుకృషి చేస్తానన్నారు. పలువురు పోలీస్ అధికారుల సంఘం నాయకులు మాధవి రెడ్డి, జిల్లా టిడిపి అధ్యక్షులు ఆర్. శ్రీనివాసరెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాధవిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పోలీస్ సిబ్బంది సంక్షేమానికి కట్టుబడి ఉన్నారని తెలిపారు . పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు దూలం సురేష్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉప్పు శంకర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాధవిలత, సభ్యులు రాచరాయుడు, సారాపతి, శేఖర్, కృష్ణ, అంజి, పుల్లయ్య, బ్రహ్మయ్య, నాగార్జున, లక్ష్మీదేవి, పెంచల్ రాజు తదితరులు మాధవి రెడ్డిని సత్కరించిన వారిలో ఉన్నారు.

# గంపల గంగరాజుకు బోయకొండ ఆలయ చైర్మన్ పదవిని అప్పగించాలి

### వీఆర్ఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పొదల నరసింహులు డిమాండ్




మదనపల్లె,మేజర్ న్యూస్ : వాల్మీకి, బోయల ఆరాధ్య దైవం బోయకొండ గంగమ్మ ఆలయం చైర్మన్ పదవిని వాల్మీకి రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర కార్యదర్శి గంపల గంగరాజుకు కేటాయించాలని వాల్మీకి రిజర్వేషన్ సాధన సమితి అధ్యక్షులు పొదల నరసింహులు డిమాండ్ చేశారు. శనివారం అయన స్థానిక మదనపల్లి పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వాల్మీకులకు ఆలయ కమిటీ చైర్మన్ పదవిని కేటాయించాలని కోరుతున్నా గత ప్రభుత్వంలోను నిర్లక్ష్యం చేయడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. గంపల గంగరాజు తండ్రి గంపల గంగప్ప ఒక పర్యాయం,గంగరాజు సతీమణి జి.ఈశ్వరమ్మ వారి కుటుంబ సభ్యురాలు జి.గంగులమ్మ ఒకొక్క పర్యాయం సర్పంచులుగా సేవలు అందించడం జరిగిందని గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల జరిగిన శాసనసభ,పార్లమెంట్ ఎన్నికల్లో వాల్మీకులు ఎన్డిఏ కూటమిని గెలిపించుకోవడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు అగ్రకులాలకు అవకాశం కల్పించారని, వాల్మీకి, బోయలకు అవకాశం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై త్వరలోనే పార్టీ పెద్దలను కలసి వినతి పత్రం ఇవ్వడం జరుగుతుందన్నారు. పుంగనూరు నియోజకవర్గం,చౌడేపల్లి మండలంలో వెలసిన శ్రీబోయకొండ గంగమ్మ ఆలయ కమిటీ చైర్మన్ పదవిని వాల్మీకి బోయలకు ఇవ్వాలని ఎన్నో ఏళ్లుగా కోరుతున్న ఇప్పటివరకు అవకాశం రాలేదని, రాష్ట్రంలో నూతన ప్రభుత్వం కొలువుదీరిన సందర్భంగానైనా తమ న్యాయమైన డిమాండును పరిగణలోకి తీసుకొని న్యాయం చేయాలని కోరారు.

## పిఏసిఎస్ చైర్మన్ పదవికి రాజీనామా



అట్లూరు,మేజర్ న్యూస్: అట్లూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ ముడమాల ప్రభాకర్ రెడ్డి ఆయన వ్యక్తిగత కారణాల రీత్యా పదవికి రాజీనామా చేశారు రాజీనామా పత్రాన్ని పిఏసిఎస్ ప్రతినిధులకు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు పిఏసిఎస్ చైర్మన్ పదవి ఇచ్చిన ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి, బద్వేల్ శాసనసభ్యులు డాక్టర్ సుధ లకు రుణపడి ఉంటానని తనపై నమ్మకంతో ఇచ్చిన పదవిని బాధ్యతా యుతంగా నిర్వహించానని తెలిపారు

## విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని నాగిరెడ్డి పల్లె గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం కమలాపురం శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి విద్యార్థులకు పుస్తకాలు బ్యాగులు పంపిణీ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. పాఠశాలకు మంచి పేరు తేవడంతో పాటు తల్లి దండ్రుల ఆశలు నెరవేర్చే విధంగా విద్యార్థులు చదువుకోవాలి అన్నారు. విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని సదుపాయాలు ఏర్పాటు చేస్తుందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వెంకట్రామిరెడ్డి, టిడిపి నాయకులు కృష్ణారెడ్డి, కృష్ణ కిషోర్ రెడ్డి, గంధం మోహన్ బాబు, బ్రహ్మానంద రెడ్డి, జెబివుల్లా, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాసుపత్రికి కుర్చీలు దుప్పట్లు, స్టూళ్లు వితరణ



జమ్మలమడుగు మేజర్‌న్యూస్ : ప్రభుత్వాసుపత్రి అభివృద్ధికి, రోగులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంలో దేవగుడి శంకర్ రెడ్డి సుబ్బరామిరెడ్డి ట్రస్ట్ ప్రతినిత్యం అందుబాటులో ఉంటుందని జమ్మలమడుగు నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ చదిపిరాళ్ల భూపేష్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రికి కుర్చీలు, స్టూళ్లు, దుప్పట్లు తదితర వస్తువులు ఆసుపత్రి మెడికల్ సూపర్నెంట్ డాక్టర్ రఫీఖ్ పాషా కు అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి మాట్లాడుతూ తమ ట్రస్టు ద్వారా గత టిడిపి ప్రభుత్వంలో ఎన్నోసార్లు ఉచిత మెడికల్ క్యాంపులునిర్వహించి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు ఉచితంగా రోగులకు మందులు కూడా పంపిణీ చేశామని తెలిపారు. ఈసారి కూడా తమ వంతు సహకారంగా జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రికి అవసరమైన వస్తువులు అందించామని తెలిపారు. భవిష్యత్తులో కూడా తమ ట్రస్టు ఆధ్వర్యంలో రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు తదితర మందులు ఉచితంగా పంపిణీ చేస్తామని ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వర్ రెడ్డి నవనీస్ రెడ్డి అంగడి శివ ఎన్డీఏ కూటమి నాయకులు, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాయలసీమలో హైకోర్టు ఏర్పాటు చేయాలి

### - డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



వేంపల్లె, మేజర్‌న్యూస్: రాయలసీమలో హైకోర్టు కానీ, హైకోర్టు బెంచి కానీ ఏర్పాటు చేయాలని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. శనివారం వేంపల్లెలోని విలేకరులతో ఆయన మాట్లాడుతూ 1937 నాటి శ్రీబాగ్ ఒప్పందం ప్రకారం రాజధాని, హైకోర్టు రెండింటిలో ఒకదానిని రాయలసీమలో ఏర్పాటు చేయాలన్నారు. ఈ ఒప్పందాన్ని అనుసరించి 1953లో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినప్పుడు రాజధాని రాయలసీమ, హైకోర్టు కోస్తాలో ఏర్పాటు చేయడం జరిగిందని తులసిరెడ్డి గుర్తు చేశారు. 1956లో తెలంగాణతో కలిసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పుడు రాజధాని, హైకోర్టు రెండు కూడా హైదరాబాద్ కు తరలించబడ్డాయన్నారు. 2014లో రాష్ట్ర విభజన కారణంగా నవ్యాంధ్ర ప్రదేశ్ ఏర్పాటైన నైపథ్యంలో రాజధాని, హైకోర్టులలో ఒకటి రాయలసీమలో ఏర్పాటు కావాలి, కానీ అలా జరగలేదన్నారు. ఇది ఒక చారిత్రక తప్పిదమన్నారు.

# మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డికి ఘన స్వాగతం



రామాపురం మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా ఈనెల 12న ప్రమాణస్వీకారం చేసిన రాష్ట్ర రవాణా, యువజన మరియు క్రీడా శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం నేడు శనివారం మొదటిసారిగా రాయచోటికి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులకు గువ్వలచెరువు ఘాట్ దగ్గర నుంచి ప్రజలు విశేష సంఖ్యలో రోడ్డు ఇరువైపులా బారులు తీరి మంత్రికి ఘన స్వాగతం పలికారు. గువ్వల చెరువు నందు క్రేన్ ద్వారా భారీ గజమాలతో ప్రజలు స్వాగతించారు. ఇసుక వేస్తే రాలనంత జనం హాజరై డప్పు వాయిద్యాలు, బాణాసంచా పేలుళ్లతో గువ్వల చెరువు, కొత్తరోడ్డు, నారాయణపురం, నీలకంఠరావుపేట, రామాపురం, గంగనేరు, కొండవాండ్లపల్లె, చిట్లూరు, బిట్స్ కళాశాల, రింగ్ రోడ్డు, మీదుగా రాయచోటి పట్టణంలో భారీ ర్యాలీ ద్వారా మంత్రివర్యులు పార్టీ కార్యాలయం చేరుకున్నారు. రామాపురం ప్రజలు రెండు భారీ క్రైన్ ల ద్వారా గజమాలతో మంత్రివర్యులకు స్వాగతం పలికారు. అదేవిధంగా రోడ్డు కిరువైపులా ప్రజలు ఊరూరా నిలబడి బొకేలు, పూలమాలతో మంత్రికి స్వాగతం పలుకుగామంత్రి చిరునవ్వుతో ప్రతి నమస్కారం చేస్తూ పేరు పేరునా పలకరిస్తూ ప్రజలకు అభివాదం చేశారు. గతంలో ఎన్నడూ ఎప్పుడూ చూడని విధంగా గువ్వల చెరువు ఘాటు నుంచి రాయచోటి టిడిపి కార్యాలయం వరకు ర్యాలీ ద్వారా ప్రజలు రావడంతో బస్సులో వెళ్లే ప్రయాణికులు ప్రజలకు, మంత్రివర్యులకు చేతులు ఊపుతూ ఆనందం వ్యక్తం చేశారు. గువ్వలచెరువు ఘాట్ నుంచి రాయచోటి రింగ్ రోడ్డు వరకు భారీ సంఖ్యలో ప్రజలు మంత్రివర్యులను చూసేందుకు వాహనాలలో తరలి వచ్చారు.

# ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డిని కలిసిన రామనపల్లె వాసులు

చెన్నూరు మేజర్ న్యూస్: కమలాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డిని శనివారం ఉదయం రామనపల్లె గ్రామవాసులు పెద్ద ఎత్తున ఆయన స్వగ్రామానికి వెళ్లి మర్యాదకపూర్వకంగా కలిసి ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రామనపల్లి నాయకులను కార్యకర్తలను పేరు పేరున ఆప్యాయంగా పలకరించారని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి రామనపల్లి గ్రామస్తులతో మాట్లాడుతూ రామనపల్లె గ్రామంలోనే కాకుండా మండలంలో కూడా తనకు అత్యధిక మెజార్టీ సాధించేందుకు కృషి చేసిన మండల నాయకుడు తాడిగట్ల వెంకట సుబ్బారెడ్డి (బుజన్న) సేవలను కొనియాడారు. నా గెలుపుకోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని చెన్నూరు మండల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి వేల్పుల సుబ్రహ్మణ్యం, లింగందిన్నె శివారెడ్డి,భవాని ఆచారి, బడిగింజల మురళి, దళిత నాయకులు లక్ష్మయ్య,ఉదయగిరి సుబ్బరాయుడు, బడిగింజల చంద్రశేఖర్, వెంకటరమణ, శ్రీనివాసులు, టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సుధాకు అభినందనలు తెలిపిన వైఎస్ఆర్‌సిపి నాయకులు



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ బద్వేల్ శాసన సభ్యురాలు కార్యాలయం నందు రంగసముద్రం పంచాయతీ సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధను కలిసి అభినందనలు తెలియజేశారు. రాష్ట్రమంతా ప్రభుత్వ వ్యతిరేక పవనాలు వీచి కూటమి శాసనసభ్యులు అధిక సంఖ్యలో అత్యంత మెజారిటీతో గెలుపొందడం జరిగిందని, ఈ తరుణంలో తన మంచితనము, విధేయత, కలుపుగోలుతనముతో, కష్టపడే మనస్తత్వంతో మంచి మెజారిటీతో రెండవ సారి బద్వేల్ శాసనసభ్యురాలుగా గెలుపొందినందుకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ సుధ మాట్లాడుతూ బద్వేల్ నియోజకవర్గంలో రంగసముద్రం పంచాయతీకి ప్రత్యేక స్థానం ఉందని, మీ అందరి సహాయ సహకారాలతో మంచి మెజారిటీని సాధించటం గొప్ప విషయమని హర్షం వ్యక్తం చేశారు. ఈ ఐదు సంవత్సరాలు కార్యకర్తలకు అండగా ఉంటా మని ఎటువంటి పరిస్థితులు ఎదురు అయినా ధైర్యంగా ఎదుర్కోవాలని, రాబోయే 2029 ఎన్నికలలో తిరిగి జగన్మోహన్ రెడ్డి అండగా ఉండి ఆయనను ముఖ్యమంత్రిగా చేసుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, ఎంపీటీసీలు మహబూబ్ పీరా, జల్లిచెంద్రాయుడు, యువ జన నాయకులు చిత్తాగిరి ప్రణీత్ రెడ్డి, రుద్రవరం నాగేంద్రప్రసాద్, తులసి సురేష్ బాబు, చాపాటి నారాయణరెడ్డి, పాలకొలను రామసుబ్బారెడ్డి, ఇండ్ల శ్రీరామ్ రెడ్డి, అబ్దుల్ ఖాదర్, బాల నరసింహాచారి, సిద్ధమూర్తి రాజారెడ్డి పాల్గొన్నారు.

# రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ : రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని టీడీపీ యువ నాయకులు సారధి నాయుడు ఆకాంక్షించారు. కూటమి విజయం సాధించడంతో పెన్నా నది తీరంలోని ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద శనివారం ఉదయం 108 టెంకాయలు కొట్టి ముక్కు తీర్చుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా అలాగే అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్‌నాయుడు అఖండ మెజార్టీతో గెలిచిన తరుణంలో వారు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్రం సుభిక్షం గా ఉండి వర్షాలు కురవాలని రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉండాలని కోరు కున్నారు. ఈ కార్య క్రమంలో పాల్గొన్న తెలుగుదేశంపార్టీ యువనాయకులు చరణ్ నాయుడు, తేజశ్రీ, కిరణ్ నాయుడు, జయప్రకాష్, నాయుడు, కానపల్లి సుబ్బారెడ్డి, హరి, మధుసూదన్ నాయుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీ ప్రభుత్వంలో జరిగిన అక్రమాలను వెలికి తీయండి

### మండల శాఖ అధికారులకు సూచించిన ఎమ్మెల్యే నల్లారి



పీలేరు మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లాకలికిరి వైసీపీ ప్రభుత్వంలో జరిగిన అక్రమాల్ని వెలికి తీసి.పూర్తి సమాచారం తీసు కురావాలని లేదంటే విజిలెన్స్ ఇంక్వైరీ వేపించి ఉన్నతాధికారులపై చట్టపరంగా చర్యలు తీసుకొంటామని, పీలేరు నియోజకవర్గ ఎమ్మెల్లే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పీలేరు నియోజకవర్గ పరిధి లోని మండల శాఖ అధికారులను సూచించారు. ఆయన మాట్లాడుతూ ఒక మండలంలో కాపురం ఉంటూ మరో మండలంలో చెరువు, గుట్ట, కాలువ పరంబోకు, ప్రభుత్వానికి సంబందించిన భూముల్లో ఎలాంటి అనుమతులు పొందకుండా అక్రమంగా ఇండ్లు నిర్మించు కోవడానికి పొదీషన్ సర్టిఫికెట్, నోఅబ్‌జక్షన్ సర్టిఫికెట్‌లు ఎలా ఇస్తారని మండిపడ్డారు. దివంగత ఎన్టీఆర్ రైతుల ను ఉద్దేశించి పీలేరు పరిసరాల్లో ఆయిల్ మిల్ కోసం భూములు కేటాయిస్తే జగనన్న కాలనీ పేరుతో దర్జాగా ఇంద్ర భవనాలు నిర్మించారన్నారు. పంచాయతీ కార్యాలయంలో పని చేస్తున్నట్లు నకిలీ పత్రాలు సృష్టించి వైసీపీ నాయకులు తమ కుటుంబ సభ్యులు వర్క్ చేస్తున్నట్లు బిల్లులు చేసుకొని లక్షల రూపాయలు దోచుకొన్నట్లు ఆరోపించారు. నియోజకవర్గ స్థాయిలో మండల శాఖల వారీగా జరిగిన అక్రమాలపై వైసీపీ నాయకులు, వారికి సహకరించిన అధికారులపై చర్యలు తప్పవని సూచించారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఒకే సర్వే నుంబర్ పై డికెటి భూములు రిజిస్ట్రేషన్ చేయడం వంటి అక్రమాలు ఒక్కటొక్కటి వెలుగులోకి వస్తున్నాయని అన్నారు. ప్రభుత్వ,పేదల అవసరాలకు ఉన్న భూములు అన్యాక్రాంతం అవుతుంటే చూస్తూ వారికి అన్నివిధాలుగా సహకరించడం సబబు కాదని అన్నారు. ప్రభుత్వానికి సంబందించిన ఏపిఐఐసి, లేఅవుట్‌లో విశ్వ బ్రాహ్మణులకు అనుమతులు లేకుండా ఆరు నుండి ఏడు ఎకరాల వరకు కట్టబెట్టడం న్యాయమా అంటూ ప్రశ్నించారు. ఆర్ అండ్ బి జాగాల్లో అక్రమ కట్టడాలు మీకు కన్పించడంలేదా అన్నారు. వాటికి అను మతులు ఎలా పొందారన్నారు. అధికారులు ఉద్యోగ రీత్యా జవాబు దారీతనం మర్చిపోవడం,వైసీపీ నాయకులకు వత్తాసు పలకడం ఏమిటని పెద్దఎత్తున ప్రశ్నల వర్షం కురిపించారు.

# సేంద్రీయ పద్ధతిలో కూరగాయల సాగు



తొండూరు. మేజర్ న్యూస్: పులివెందుల నియోజకవర్గం తొండూరు మండలంలోని గంగాదేవిపల్లె గ్రామ రైతులు సేంద్రీయ పద్ధతిలో కూరగాయలు సాగు చేస్తున్నారు. ఎరువులు పురుగుల మందులతో పండించిన పంటలను ఆహారం తీసుకోవడంతో రోజురోజుకు అనారోగ్య సమస్యలు పెరుగుతున్నాయి. తద్వారా అందరి దృష్టి సేంద్రియ వ్యవసాయంపై పడింది రసాయనాలు లేని వ్యవసాయ ఉత్పత్తుల కోసం అనేక మంది రైతులు ప్రకృతి వ్యవసాయం అవలంబిస్తున్నారు. ఇందులో భాగంగా గంగాదేవి పల్లి రైతులు కూడా కొత్త ఆలోచనలతో పంటలను పండిస్తున్నారు. భూమిలో ఎరువులు పురుగుల మందులు వాడకుండా ప్రకృతి సిద్ధంగా పంటలు పండిస్తూ సొంత మార్కెటింగ్‌తో లాభాల బాట పట్టారు. మండలంలో అధికసంఖ్యలో గంగాదేవి పల్లె గ్రామంలో రైతులు కూరగాయల సాగు చేస్తున్నారు. ఇదే తమ అని కూరగాయల సాగుతో తమకు లాభసాటి ఆదాయంతో పాటు ప్రజల ప్రాణాలను కూడా రసాయనికాల భార్య నుంచి కాపాడుతున్నామని రైతులు పేర్కొంటు న్నారు ఇదేవిధంగా అధికారులు ప్రతి గ్రామంలోనూ రైతులకు అవగాహన కల్పించి కూరగాయలు సాగు చేసే ప్రతి రైతు రసాయని కాళ్లకు దూరంగా ప్రకృతి వ్యవసాయానికి దగ్గరగా తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికే పట్టణాలలో కూడా ప్రజలు సేంద్రియ పద్ధతిలో సాగుచేసిన కూరగాయల వైపే మొగ్గు చూపుతున్నారు కాబట్టి రైతులు కూడా పద్ధతిలో సాగు కోసం ప్రయత్నించి లాభసాటి వ్యవసాయం చేయాలని పలువురు పేర్కొంటున్నారు.

# మదనపల్లె అభివృద్ధికి ఎమ్మెల్యే షాజహాన్ బాషా బాటలు వేస్తారు

### బిజెపి రూరల్ మండల అధ్యక్షులు పచ్చిపాల వసంత కుమార్ కితాబు

మదనపల్లె,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా,మదనపల్లి ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా నియోజకవర్గం అభివృద్ధికి బాటలు వేస్తారని భారతీయ జనతా పార్టీ మదనపల్లి రూరల్ మండల అధ్యక్షుడు పచ్చిపాల వసంతకుమార్ కితాబునిచ్చారు. ఎమ్మెల్యేగా విజయం సాధించిన అనంతరం తొలిసారిగా షాజహాన్ బాషాను శనివారం కలిసి పుష్పగుచ్ఛం అందజేసి,శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీ శాసనసభ,పార్లమెంట్ ఎన్నికల ఫలితాల్లో కూటమి సునామీని సృష్టించిందని వైకాపా మంత్రులు, సీనియర్ నాయకులు చిత్తుగా ఓడిపోయారన్నారు. కూటమి అభ్యర్థులు 164 అసెంబ్లీ స్థానాలు,21 పార్లమెంటు స్థానాలలో విజయం సాధించడం ద్వారా రాష్ట్ర చరిత్రలో సరికొత్త అధ్యాయాన్ని లిఖించారన్నారు. ఇక మదనపల్లి నియోజకవర్గం ప్రజలతో మంచి సంబంధాలు కలిగి ఉన్న నాయకుడు షాజహాన్ బాషా ఎమ్మెల్యేగా విజయం సాధించడం శుభ పరిణామమన్నారు.పాలన పట్ల ఆయనకు మంచి పట్టు ఉందని,ఆయన సారధ్యంలో నియోజకవర్గం అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందన్నారు. ముస్లిం మైనారిటీ కోటాలో షాజహాన్ బాషా మంత్రి కావాలని ఆయన ఆకాంక్షించారు.



# వజ్రాల వేటకు వలస వెళ్లిన వద్దిరాల ప్రజలు

## జూన్ మాసం మొదటి వారం తొలకరి వర్షం పలకరింపుతో పరిగెత్తిన జనాలు

## అక్కడే రెండు వారాలపాటు బస

## ఈ వజ్రాల వేటలో ఎంతమందికి అదృష్టం వరించునో

జమ్మలమడుగు, మేజర్‌న్యూస్ : కడప జిల్లా మైలవరం మండలం వద్దిరాల గ్రామంలోని ప్రజలు వజ్రాల అన్వేషణకువలస వెళ్లారు.కర్నూలు జిల్లా తుగ్గలి మండలానికి చెందిన గ్రామం జొన్నగిరి తొలకరి పలకరిం చడంతో వద్దిరాల ప్రజల ఆశలు చిగురించాయి. వద్దిరాల గ్రామం నుండి దాదాపు 50 మంది పైగా వలస వెళ్లారు వెళ్లిన వారిలో గడ్డం మాణిక్యమ్మ అలియాస్ ( మద్దక ) గడ్డం నాగమ్మ అలియాస్(జయమ్మ)గడ్డం ఓబులేసు అలియాస్ సెల్వరాజ్ సది మూట సిద్ధం చేసుకుని పొలాల బాట పడ్డారు. నేలలో అణువణువు సోదిస్తారు. ప్రతి రాయిని కదుపుతారు. మెరిసే రాళ్ళ ను సేకరించి వజ్రాల వ్యాపారులకు చూపుతారు. అది వజ్రం అయితే వారి పంట పండుతుంది లేదంటే తమ అదృష్టాన్ని మరోసారి పరీక్షించుకుంటారు. జూన్ మాసం మొదలవగానే టక్కున గుర్తుకొచ్చేది జొన్నగిరి. ఇక్కడ వజ్రాలు ఉన్నట్లు బ్రిటిష్ వారి కాలంలోనే గుర్తించారు. అప్పట్లోనే ప్రత్యేక కంపెనీలు ఏర్పాటు చేసి అన్వేషణకు శ్రీకారం చుట్టారు. జూన్ మొదటి వారం రాగానే తొలకరి పలకరించగానే కొత్త కొత్త వ్యక్తులతో జొన్నగిరి గ్రామం కళకళలాడుతుంది. జొన్నగిరి చుట్టూ ఐదు కిలోమీటర్ల మేర ఎర్రనేలలో జనం రద్దీగా కనిపిస్తారు. ఒక్కో పొలంలో 30 నుంచి 40 మంది వజ్రాల కోసం వెతుకుతుంటారు. స్థానికులే కాకుండా ఆంధ్రప్రదేశ్ లోని ఇతర రాష్ట్రాలైన తెలంగాణ, కర్ణాటక, హైదరాబాదు వంటి ప్రాంతాల నుంచి వాహనాలలో వచ్చి వజ్రాన్ని విసన చేస్తుంటారు. 25 సంవత్సరాలుగా ఇతర రాష్ట్రాల నుంచి రావడం ఎక్కువైంది. కొందరు రోజుల తరబడి అక్కడే బస చేసి తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు.



# రాజీనామా చేసిన వాలంటీర్ భవిష్యత్తు ఏంటి?

కలసపాడు, మేజర్‌న్యూస్ : రాజీనామా చేసిన వాలంటీర్లకు వేతనాలు లేక, మరొక ఉపాధి లేక అవస్థలు వారి పరిస్థితి ప్రశ్నార్థకంగా మారింది. వివరాల్లోకి వెళితే .సార్వత్రిక ఎన్నికల్లో సమయంలో స్వచ్ఛందంగా నైతేనో లేక ఆ పార్టీ నాయకులు బెదిరించడం వలనో వాలంటీర్లు రాజీనామా చేశారు. రాజీనామా చేసిన వాలంటీర్లు స్వచ్ఛందంగా కొందరు స్థానిక నాయకులు బలవంతం పై కొందరు ఎన్నికల ప్రచారం పాల్గొన్నారు. మే నెలలో రాజీనామా చేసిన వారికి కొంత నగదు ముట్టజెప్పి జగన్‌కు ఓటు వేయాలని వారితో ఇంటింటికీ ప్రచారం చేయించారు. మన ప్రభుత్వమే వస్తుంది కాబట్టి,మీకు మంచి భవిష్యత్తు కల్పిస్తామని చెప్పిన నాయకులు పార్టీ ఓడిపోయాక వీరిని పట్టించుకునే వారు కరువయ్యారు. వైకాపాను నమ్ముకున్న మా భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందని వాలంటీర్లు గగ్గోలు పెడుతున్నారు. అయితే ఎన్నికల సమయంలో పవన్ కళ్యాణ్ మరియు చంద్రబాబునాయుడు తమను పలుమార్లు హెచ్చరించారని, మిమ్మల్ని తొలగించబోమని, అధికారంలోకి రాగానే రూ. 10 వేల వేతనంతోపాటు ఆర్థికంగా నిలదొక్కుకునేలా మంచి భవిష్యత్తు కల్పిస్తానన్నారు. స్వచ్ఛందంగా ఉండిపోవాలని మొత్తుకున్నా తామే వినలేదని కొందరు వాలంటీర్లు పశ్చాత్తాప పడుతున్నారు. కూటమి అధికారంలోకి రావడంతో రాజీనామా చేసిన వాలంటీర్లను మళ్లీ విధుల్లోకి తీసుకునే అవకాశం లేదు. పవన్ మరియు చంద్రబాబు మాట విని రాజీనామా చేయకుండా ఉండిపోయిన వాలంటీర్లు నేడు హుందాగా తలెత్తుకునే స్థితిలో ఉన్నారని, కూటమి ప్రభుత్వం రాకతో ఈ వ్యవస్థ కొత్తరూపు సంతరించుకోవచ్చని కాబట్టి మా అనుభవాన్ని దృష్టిలో పెట్టుకుని మాకు మరొక అవకాశం ఇవ్వాలని కొంతమంది వాలంటీర్లు ప్రభుత్వాన్ని కోరుకొనుచున్నారు. కొత్తగా తీసుకొనే వాలంటీర్లకు బదులుగా అనుభవం అర్హత ఉన్న వాలంటీర్లకు మరొక అవకాశం కల్పిస్తే బావుంటుందని పలువురు విశ్లేషకులు ప్రజలు కోరుకుంటున్నారు.

# గోవధ నిషేధ చట్టం అమలు చేయాలి



వేంపల్లె, మేజర్‌న్యూస్: గోవధ నిషేధ చట్టం అమలు చేయాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలిహరిప్రసాద్ కోరారు. శనివారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఇంఛార్జి ఈఓ రాఘవేంద్రకు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం మాట్లాడుతూ గోవులలో సకల దేవతలు కొలువై ఉన్నట్లు శాస్త్రులు చెబుతున్నాయన్నారు. గోవధ మహాపాతకమన్నారు. రవాణా, గోవధ పశు సంరక్షణ చట్టం 1977 ప్రకారం ఏ ప్రాంతంలో కూడా గోవులను వదించడం అక్రమంగా తరలించడం వంటివి చేయకూడదనే ఆదేశాలు ఉన్నాయన్నారు. హిందువుల మనోభావాలను గౌరవిస్తూ, పట్టణంలో గోవధ నిషేధ చట్టం అమలు చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బొమ్మిరెడ్డి లక్ష్మిరెడ్డి, టిడిపి మండల ఉపాధ్యక్షుడు పసుపులేటి వీరభద్ర, పవన్, వెంకటేష్, సుమన్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్' పండుగ శాంతియుతంగా జరుపుకోవాలి

## రాజంపేట ఆర్డీఓ



రాజంపేట మేజర్‌న్యూస్: అన్నమయ్య జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, రాజంపేట రెవెన్యూ డివిజనల్ ఆఫీసు నందు "పీస్ కమిటీ మీటింగ్"ను, ఆర్డిఓ నిర్వహించారు. ఈ సమావేశంలో 'బక్రీద్' పండుగ సందర్భంగా ఎలాంటి, 'గోవు' (ఆవు) లకు హాని కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశమునకు రాజంపేట ముస్లిం పెద్దలు మరియు పోలీసు వారు హాజరు కావడం అయినది. అదేవిధంగా రాజంపేట మండలంలోని ఎల్లాగడ్డ మరియు రాజంపేట, కోడూరు ముస్లిం పెద్దలకు సదరు విషయం తెలుపవలసినదిగా, రెవిన్యూ డివిజన్ అధికారి అన్నారు ఈ కార్యక్రమం లో రెవిన్యూ, పోలీస్ అధికారులు, మత పెద్దలు పాల్గొన్నారు.

# ప్రశాంతవాతావరణంలో పండుగ జరుపుకోవాలి


## పీలేరు అర్బన్ సిఐ మోహన్ రెడ్డి



పీలేరు మేజర్‌న్యూస్ : అన్నమయ్య జిల్లాపీలేరు ప్రశాంత వాతావరణంలో ముస్లిం సోదరులు బక్రీద్ పండుగ జరుపుకోవాలని పీలేరు అర్బన్ సిఐ మోహన్ రెడ్డి సూచించారు.పీలేరు ముస్లిం జమాత్,కమిటీ మత పెద్దలతో ఆయన సమావేశ మయ్యారు.మత సామరస్యానికి ప్రతీక అయిన సోమవారం జరగనున్న బక్రీద్ పండుగ ముస్లిం సోదర సోదరీ మణులు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంతోషంగా జరుపుకోవాలని కోరారు.ముస్లిం సోదరులు పట్టణంలోని ఈద్గా దగ్గర ట్రాఫిక్ సమస్యలు లేకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తామని అందరూ సహకరించాలని కోరారు.

# ఆధునిక సాహిత్య మార్గదర్శి శ్రీశ్రీ

## జింకా సుబ్రహ్మణ్యం



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ సాంప్రదాయ చ0దోబద్ధ కవిత్వాన్ని ధిక్కరించి అభ్యుదయ మార్గంలో కవిత్వం రాసిన ఆధునిక సాహిత్య మార్గదర్శి శ్రీ శ్రీ అని కడప జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి జింకా సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు, శ్రీ శ్రీ 41వ వర్ధంతి సందర్భంగా ఆయనకు నివాళి ఘటిస్తూ, శ్రీ శ్రీ మహాప్రస్థానం రచనలతో నూతన వరవడిని సృష్టించాలని ఆ కవిత్వం ఎందరికో స్ఫూర్తిదాయకమైందని తెలిపారు. తిక్కన వేమన గురజాడ లను ప్రజాకవిగా పేర్కొన్న శ్రీ శ్రీ ఆధునిక యువకర్తగా నిలిచిపోయారని ఆయన అన్నారు. సినీ పరిశ్రమలో ఎన్నో ఆణిముత్యాలు లాంటి పాటలను అందించి తెలుగు సినిమా ఖ్యాతిని జాతీయ స్థాయికి తీసుకుపోయారని కొనియాడారు. ఆధునిక కవిత్వ దశ దిశ ను మార్చిన శ్రీ శ్రీ నేటి కవులకు ప్రాతస్మరణీయుడని ఆయన వర్ధంతి సందర్భంగా అంజలి ఘటించారు.

# శ్రీశ్రీశ్రీ అవధూత వీరయ్య స్వామి ఆరాధన మహోత్సవం

చాపాడు మేజర్‌న్యూస్, చాపాడు మండల పరిధిలోని భద్రిపల్లె గ్రామంలో వెలసినటువంటి శ్రీశ్రీశ్రీ అవధూత దిగంబర వీరయ్య స్వామి 47వ ఆరాధన మహోత్సవము ఈనెల 19వ తేదీ బుధవారం ఘనంగా నిర్వహించనున్నట్లు శ్రీశ్రీశ్రీ దిగంబర వీరయ్య స్వామి డెవలప్మెంట్ కమిటీ తెలియజేశారు. 19వ తేదీ బుధవారం మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు స్వామివారికి నైవేద్యం సమర్పించిన అనంతరం భక్తాదులకు అన్నప్రసాద కార్యక్రమము జరుపబడునని. అలాగే సాయంత్రం 7 గంటల నుండి 9 గంటల వరకు శ్రీయుతులు ఎలమర్తి మధుసూదన కవి సంగీత అవధాని కడప వారిచే శివలీల వైభవం ప్రవచన కార్యక్రమం నిర్వహించబడునని. అదే రోజు రాత్రి 9 గంటలకు శ్రీ సాయి నాట్యకళా సమితి అద్దంకి శ్రీనివాసరావు గ్రూపు వారిచే భక్త చింతామణి పూర్తి నాటకం కలదని కమిటీ సభ్యులు తెలియజేశారు. కావున భక్తాదులందరూ ఈ కార్యక్రమమును జయప్రదం చేయవలసినదిగా కోరారు.

# రెడ్డిపల్లిలో ప్రారంభమైన పోలేరమ్మ జాతర

## మొదటి రోజే భారీగా తరలి వచ్చిన భక్తులు

## వైభవంగా పోలేరమ్మ గ్రామోత్సవం



అట్లూరు, మేజర్‌న్యూస్: అట్లూరు మండలంలోని రెడ్డిపల్లి గ్రామం వద్ద బద్వేల్ కడప ప్రధాన రహదారి మెయిన్ రోడ్డు ప్రక్కన రెడ్డిపల్లి గ్రామం వద్ద వెలసిన పోతురాజు సహిత పోలేరమ్మ దేవత మూడో వార్షికోత్సవ వేడుకలు శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. రాత్రి స్వామివారికి మంగళహారతులతో వేద మంత్రోచ్చారణల మధ్య, తీర్థ ప్రసాదాలు వినియోగం అనంతరం రాత్రి 11 గంటలకు స్వామివారి ఊరేగింపు చెక్కభజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు చేరుకొని జాతరను తిలకించారు. అనంతరం దేవాలయం వద్ద పూజా కార్యక్రమాలకు వచ్చిన భక్తులకు కొండ్రెడ్డి పెంచల్ రెడ్డి, డబ్బుగుడ్ల ఐతయ్య లఆధ్వర్యంలో భారీ ఎత్తున అన్నదానకార్యక్రమం మధ్యాహ్నం రాత్రి భక్తులకు ఏర్పాట్లు చేశారు. ఆలయ కమిటీ ధర్మకర్త డబ్బు గుడ్ల వెంకటేశ్వర్లు యాదవ్, కొండ్రెడ్డి పెంచల్ రెడ్డి, సర్పంచ్ నర్సారెడ్డి, లక్ష్మీ నర్సారెడ్డి, బుర్రి కృష్ణ యాదవ్, సంద్ర శ్రీనివాస యాదవ్ , కొండ్రెడ్డి లక్ష్మిరెడ్డి, జంగిటి ఎద్దులయ్య, పైడి పెద్ద ఎల్లయ్యా, పైడి మునయ్య, జంగిటి సుబ్బరాయుడుల ఆధ్వర్యంలో భక్తులకు ఎక్కడ కూడా ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేసి గ్రామంలో గ్రామోత్సవం నిర్వహించారు

# కడపలో అట్టహాసంగా జోస్ ఆలుక్కాస్ ప్రారంభం



కడప మేజర్‌న్యూస్ : బంగారం ప్రియులకు కడప నగరంలో అగ్రశేణి జ్యూవెలరీ షోరూం జోస్ ఆలుక్కాస్ అందుబాటులోకి వచ్చింది. శనివారం కొత్తబస్టాండు సమీపంలో షోరూంను కడప ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి రెడ్డి, ప్రముఖ సినీ నటి నిధి అగర్వాల్‌లు జ్యోతి ప్రజ్వలన చేసి లాంఛనంగా ప్రారంభించారు. ప్రారంభోత్సవంలో జోస్ ఆలూక్కాస్ మేనేజింగ్ డైరెక్టర్లు వర్ఘీస్ ఆలుక్కా, పాల్‌జె ఆలుక్కా, జాన్ ఆలుక్కాలు పాల్గొన్నారు. నటీ నిధిఆగర్వాల్‌ను చూసేందుకు ప్రజలు పెద్దసంఖ్యలో గుమికూడారు. అనంతరం ఎమ్మెల్యే మాధవిరెడ్డి, సినీనటి నిధి ఆగర్వాల్ మాట్లాడుతూ నేటి నుంచి 21 వరకు 60వేల విలువైన బంగారు ఆభరణాలు, వజ్రాల కొనుగోలుపై వినియోగదారులకు బంగారు నాణెం అందిస్తున్నామన్నారు. వజ్రాలపై 20 శాతం, ప్లాటినం ఆభరణాలపై 7 శాతం తగ్గింపును కూడా వినియోగదారులు పొందవచ్చునన్నారు. బంగారు ఆభరణాల తరుగు ఛార్జిలపై 50 శాతం తగ్గింపు ఉంటుందన్నారు. ప్రతి కొనుగోలుపైన ఒక ఉచిత బహుమతి, వివాహ వేడుకల కోసం చేసే కొనుగోలుపై ప్రత్యేక డిస్కౌంట్లు పొందవచ్చున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవిరెడ్డిని డైరెక్టర్లు ఘనంగా సత్కరించారు.

# మేఐహెల్ప్‌యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతిమ సంస్కరణ



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ : స్థానిక శ్రీ అమ్మ నాన్న వృద్ధాశ్రమంలో నివాసం ఉంటున్న వంటేరు నారాయణ(83) అనే వృద్ధుడు అనారోగ్యం చేత శుక్రవారం చనిపోవడంతో అంతిమ సంస్కరణలు చేయడానికి ఎవరు ముందుకు రాకపోవడంతో శ్రీ అమ్మ నాన్న వృద్ధాశ్రమం నిర్వాహకులు మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఛైర్మన్ మోరే లక్ష్మణ్ రావు ని సంప్రదించగా వారు వెంటనే స్పందించి శనివారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు, ట్రేజరర్ భార్గవ్ సాయి, టౌన్ ప్రెసిడెంట్ సుబహన్ ,వైస్ ప్రెసిడెంట్ మునేంద్ర కృపా అగ్ని షరూన్ ట్రస్ట్ సభ్యులు పాపి శెట్టి వెంకట లక్ష్మమ్మ,సుమన్ బాబు, సురేష్ తదితరులకు ఏ శుభకార్యానికైనా పిలవగానే వస్తారు కానీ చావుకు చాలామంది వెనుక ఉంటారు. తెలిసిన బంధువులు చనిపోయిన కూడా చాలా మంది ఏమవుతుందో అని వెనకడుగు వేస్తూ ఉంటారు కానీ మీరు మాకు ఆత్మీయుల వలె వచ్చి ఈ కార్యక్రమాన్ని చేయడం మాకెంతో సంతోషంగా అనిపించింది అని బంధువులు మేఐహెల్ప్‌యు ఫౌండేషన్ వారికి కృతజ్ఞ తలు తెలిపారు. మా శ్రీ అమ్మ శరణాలయం లోని వృద్ధులకు సహాయం చేయదలచిన ఎవరైనా దాతలు ఉంటే ఈ నెంబర్లను 82972 53484, 91822 44150. సంప్రదించ వలసిందిగా కోరుచున్నారు.

# త్యాగనిరతికి ప్రతీక బక్రీద్ పండుగ

**మారెడ్డి జోగి రెడ్డి**



పులివెందుల టౌన్. మేజర్‌న్యూస్: ఈనెల 17వ తేదీ బక్రీదు పండగ సందర్భంగా ముస్లిం సోదరులు ప్రార్ధనలు నిర్వహించే శ్రీరామ థియేటర్ వద్ద గల ఈద్గా అలాగే పార్నపల్లి రోడ్డులో ఉన్న ఈద్గాలను శనివారం మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి తమ్ముడు టీడీపీ నాయకులు మారెడ్డి జోగిరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ముస్లిం సోదరులకు ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రంజాన్ పండుగ తర్వాత ముస్లింలు జరుపుకునే అతి పెద్ద పండుగ బక్రీద్ అని బక్రీదు పండుగ రోజు ముస్లిం సోదరులు తాము కష్టపడి సంపాదించిన సొమ్ముతో, ఎలాంటి స్వార్థపూరిత ఆలోచన లేకుండా, త్యాగనిరతితో రాగద్వేషాలను వదిలేసి పరోపకారం చేయడానికి సంకల్పిస్తారని తెలిపారు. అనంతరం అక్కడ ఉన్న మత పెద్దలతో పండుగ రోజు ఈద్గాలలో చేయబోయే ఏర్పాట్లపై చర్చించారు. ఈ కార్యక్రమంలో నల్లగారి భాస్కర్ రెడ్డి, ఖాసీం వల్లి, గుడుసా బాబా ఫక్రుద్దీన్, జాఫర్, విజయ భాస్కర్, తూగుట్ల రాఘవ రెడ్డి, ఇంటెపల్లి విశ్వనాథ్ రెడ్డి, షేక్ సమద్, నాగిన్, యూసుఫ్, మరియు మత పెద్దలు పాల్గొన్నారు.

# ఫీజులు నియంత్రించడంలో అధికారులు విఫలం

**పిఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు**




కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్: జిల్లావ్యాప్తంగా వున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలలో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని వాటిని అరికట్టడంలో విద్యాశాఖ అధికారులు విఫలం అయ్యారని ప్రగతిశీల విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు అన్నారు. నగరంలోని ఆ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల యాజమాన్యం ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వేలాది రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్నారని విమర్శిం చారు అలాగే ప్రతి పాఠశాలలో బుక్స్ స్టోర్ ఓపెన్ చేసి పుస్తకాలు షూస్,బెల్టు, టై తోపాటు ప్రతి వస్తువుకు ఒక రేటు విధించి ఒకటో తరగతి విద్యార్థి నుండి పదవ తరగతి విద్యార్థులకు 6000 నుంచి 10000 రూపాయలు పైగా వసూలు చేస్తూ ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రతి పాఠశాలలో నోటీస్ బోర్డ్ లో తరగతుల వారీగా ఫీజులు, నిర్ణయాల పట్టిన ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు నిబంధనలు అమలు చేయించ డంలో విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యంగా ఉండడం వెనుక అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల అక్రమాలను అరికట్టాలంటే విద్యాశాఖ అధికారులు అధిక ఫీజులపై విచారణ చేయించి పాఠశాలలు గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా స్పందించి కనీసం వసతులు లేని, విద్యాసంస్థల పై చర్యలు తీసుకోవాలని కోరారు లేకపోతే అధికారుల నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ సమావేశంలో పి ఎస్ యు నాయకులు బాల నరసిం హు లు,భాస్కర్ పాల్గొన్నారు

# ఏటేటా తగ్గిపోతున్న పత్తి పంట సాగు

**మండలంలో కొన్ని గ్రామాల్లో అత్యధిక వర్షపాతం**

రాజుపాళం మేజర్‌న్యూస్ : మండలంలో అడపాదడపాగ మంచి వర్షాలు కురుస్తున్నాయి నైరుతి రుతుపవనాల వల్ల ఈ వర్షాలు కొన్ని ప్రాంతాలకే పరిమితం అవుతున్నాయి శుక్రవారం రాత్రి కురిసిన వర్షం తహశిల్దార్ కార్యాలయంలో 37.8 మిల్లీమీటర్లగా వర్షపాతం నమోదయింది కొన్ని గ్రామాల్లో అత్యధికంగా వర్షం కురుస్తోంది ఖరీఫ్ పంట సాగుకు సంబంధించి ఈ ప్రాంతంలో ఎక్కువగా పత్తి పంటను సాగు చేస్తారు. అయితే ఏటేటా పత్తి పంట సాగు తగ్గుతూ వస్తోంది. ఈ పంటపై ఎర్ర గులాబీ రంగు పురుగు ఎక్కువగా ఆశిస్తున్నాడంతో పంట దిగుబడులు గణనీయంగా తగ్గిపోతున్నాయి అంతేకాకుండా ఎక్కువగా పంట సాగులో పెట్టుబడులు పత్తిని వేరు చేసేందుకు కూలీల ఖర్చులు అధికం అవుతున్నాయి వేల ఎకరాల్లో సాగయ్యే పత్తి పంట గణనీయంగా తగ్గిపోతుంది పత్తి ధరలు కూడా నిలకడగా లేకపోవడంతో అందుకు కారణంగా చెప్పవచ్చు గతంలో క్వింటాల్ పత్తి11,500 వేలు ధర పలికింది ప్రస్తుతం క్వింటాల్ పత్తి ధర రూ 6,500 నుంచి 6, 700 వేల వరకు ధర పలుకుతోంది పత్తిని బట్టి కూడా వ్యాపారస్తులు ధరను నిర్ణయిస్తున్నారు గత ఏడాది పండించిన పత్తి పంట దిగుబడులు ఇళ్లలోనే ఉంచుకొని సరైన ధర కోసం రైతులు ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది

# ఆదినిమ్మాయపల్లి ఆనకట్టపై బ్యారేజ్ నిర్మించాలి

**రాష్ట్ర కార్యదర్శి రవి శంకర్ రెడ్డి**



కడప ఐటిఐ సర్కిల్ మేజర్ న్యూస్: నగరంలోని రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యాలయంలో శనివారం ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు లింగమూర్తి, సిద్ధిరామయ్య మక్బూల్ బాషాలతో కలిసి మీడి యా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రవిశంకర్ రెడ్డి మాట్లాడుతూ, తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వస్తే చింతకొమ్మదిన్నె మండలంలోని ఊటుకూరు పొలంలో వేలకోట్ల రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని భవన టౌన్షిప్ మొత్తం ప్రభుత్వ భూముల్లో నిర్మించినటువంటి అక్రమాలను తొలగిస్తామని కమలాపురం టిడిపి నాయకులు పుత్తా నరసింహారెడ్డి, హరి ప్రసాద్ లు అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో చలో భవన టౌన్ షిప్ కార్యక్రమంలో హామీ ఇచ్చారని వెంటనే ఆక్రమాలపై చర్యలు తీసుకొ ని ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ అదినిమ్మాయపల్లి ఆనకట్టపై బ్యారేజ్ నిర్మించాలని ఆందోళన కార్యక్రమం పెడితే ప్రస్తుతం కడప పార్లమెంటు అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి ఆదినిమ్మాయిపల్లి ఆనకట్ట వద్ద జరిగిన కార్యక్రమంలో పాల్గొని హామీ ఇచ్చారని గుర్తు చేశారు.

# మంత్రి రాంప్రసాద్ రెడ్డిని కలిసిన పిడిఎస్‌యు నాయకులు



కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్: రాష్ట్ర రవాణా,క్రీడ యువజన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మం త్రి అయి మొదటి సారి గా కడపకు వచ్చిన సందర్బంగా పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శనివారం నగరంలోని పాత టోల్ గేట్ వద్ద పిడియస యు బృందంతో కలిశారు. ఈ సంద ర్బంగారాష్ట్రఉపాధ్యక్షుడుఎం.అంకన్న మాట్లాడుతూగత ప్రభుత్వంలో జిల్లాలో విద్యార్థి, యువజనులకి తీరని అన్యాయం చేశారని, ముఖ్యంగా ఉన్నత విద్యయినా ఏం.ఏ,ఎమ్మెస్సీ, ఏంకామ్,ఏంటెక్ తదితర పీజీ కోర్స్ లకు ఫీజు రియింబర్స్ మెంట్, స్కాలర్షిప్ లు రాకుండా జీ. ఓ. నం.77 ను గత ప్రభుత్వం తెచ్చి పెదాలు మధ్య తరగతి విద్యార్థులకి తీవ్ర అన్యాయం చేసిందన్నారు. ఆ జీ.ఓ.ను వెనక్కు తీసికోవాలని కోరారు. ఇందులో పిడియస్ యు జిల్లా కార్యదర్శి జి శ్రీనాథ్ యాదవ్ అన్నమయ్య జిల్లా నాయకుడు స్వరూప్ తేజ,పిడిఎస్ యు నగరనాయకులు మనోజ్, శ్రీనివాసులు రెడ్డి,అల్లా భాష, వెంకటేష్, హరి తదితరులు పాల్గొన్నారు.

# కడప జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా శారద బాధ్యతలు స్వీకరణ



కడప మేజర్‌న్యూస్ : కడప జడ్పీ ఛైర్మన్‌గా శారద శనివారం బాధ్యత లు స్వీకరించారు. ఇంతకుముందు ఉన్న జడ్పీ ఛైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి రాజంపేట ఎమ్మెల్యేగా ఎన్నికైన నేపథ్యంలో ఆయన తన పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. దీంతో జిల్లా కలెక్టర్ విజయరామరాజు ఆదేశాల మేరకు వైస్‌ఛైర్మన్‌గా ఉన్న శారద పూర్తిస్థాయిలో జడ్పీ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు. రానున్న రోజుల్లో కడప జిల్లా ప్రగతికి చేయూతనిస్తానని ఆమె అన్నారు.

# కమలాపురం ఎమ్మెల్యేను కలిసిన యర్రగుడిపాడు టీడీపీ నాయకులు

కమలాపురం, మేజర్‌న్యూస్. కమలాపురం మండలంలోని యర్రగుడిపాడు గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు చెన్నారెడ్డి, వరదసుబ్బరామయ్య శనివారం రోజు ఎమ్మెల్యే చైతన్యరెడ్డిని ఆయన ఇంటివద్ద కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చైతన్యరెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం విజయానికి కృషి చేసిన ప్రజలకు, కార్యకర్తలకు, నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజా సమస్యలపైన ప్రతి గ్రామం సందర్శించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా కృషి చేస్తామన్నారు. త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి అన్న క్యాంటీన్, వృద్ధాప్య ఫించన్, నిరుద్యోగ భృతి, 18 సంవత్సరాలు దాటిన మహిళలకు రూ.1500 ఇవ్వడం జరుగుతుంది అని ఆయన అన్నారు. అన్ని గ్రామాలను అభివృద్ధి చేస్తామని ఆయన తెలిపారు. ప్రజా సమస్యలపై సత్వర పరిష్కారానికి పబ్లిక్ గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



# విజయ దుర్గమ్మను దర్శించుకున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



కడప కల్చరల్ మేజర్‌న్యూస్: రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శనివారం కడప విజయ దుర్గమ్మ ఆలయాన్ని సందర్శించారు. రాష్ట్ర రాజధాని అమరావతిలో రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఆయన కుటుంబ సభ్యు లతో కలిసి సొంత నియోజకవర్గం రాయచోటి వెళుతూ శనివారం మార్గమధ్యంలో కడప విజయదుర్గ ఆలయాన్ని సందర్శించారు. తొలిసారిగా మంత్రి పదవిని చేపట్టిన ఆయనకు ఆలయ నిర్వాహకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అర్చకులు ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వెలకట్టలేని ఎంతో అభిమానంతో రాయచోటి నియోజకవర్గ ప్రజలు తనను ఎమ్మెల్యేగా.. గెలిపిస్తే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తనపై నమ్మకం, విశ్వాసంతో.. మంత్రి పదవిని కట్టబెట్టారన్నారు. ముఖ్యమంత్రి నమ్మకాన్ని, ప్రజల అభిమానం, విశ్వాసాన్ని రెట్టింపు చేసేలా మంత్రిగా తనకు కేటాయించిన శాఖలను సమర్థవంతంగా నిర్వహి స్తానని తెలిపారు. ప్రజల కోసం చేసే ప్రతి అభివృద్ధి కార్యక్రమానికి ఆ దేవుని ఆశీస్సులు ఎల్లవేళలా అందుతాయనే విశ్వాసాన్ని వెల్లబుచ్చారు. ముఖ్యమంత్రి సహకారంతో రవాణా, యువజన, క్రీడా శాఖలలో వినూత్న మైన మార్పును తీసుకువచ్చేందుకు కృషి చేస్తామన్నారు

# బక్రీద్ పండుగను సంతోషంగా జరుపుకోవాలి

### గ్రామ పెద్దలతో మాట్లాడుతున్న చంద్రమోహన్ ఎస్ఐ



వీరబల్లి మేజర్ న్యూస్ ఈనెల 17నజరిగే బక్రీదు పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఎస్ఐ చంద్రమోహన్ కోరారు శనివారం గ్రామ శాంతి సంఘం నాయకులతో మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి అవాంఛనీ య సంఘటనలు జరగరాదన్నారు ముస్లింలుకు ఎర్బానీ ఇచ్చేవారు నిషేధించబడిన జంతువులను కుర్బానీ ఇవ్వరాదని తెలిపారు పండుగ ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో మైనారిటీ పెద్దలు పాల్గొన్నారు.

# చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో అన్నదానం



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ స్థానిక టిడిపి బీసీ నాయకులు చల్లా రాజగోపాల్ యాదవ్ చేస్తున్న అన్నదాన కార్యక్రమానికి వారం వారం ప్రజల నుండి ఆదరణ పెరుగుతుంది.శనివారం సందర్భంగా స్థానిక మైదుకూరు రోడ్డులోని అన్వర్ హాల్ వద్ద అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ శనివారం చుట్టుపక్కల గ్రామాల నుండి వారి పనులు విత్తం వచ్చే వారి సంఖ్య ఎక్కువగా కనిపించింది మంచి రుచికరమైన స్వీట్ కేసరి. వైట్ రైస్. ఆకుకూర పప్పు. పెరుగు అన్నం, మామిడికాయ చెట్నీ, మంచి రుచికరమైన భోజనాన్ని దాదాపు 1100 మందికి అన్న ప్రసాదం అందజేశారు ప్రజల అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా సత్య కుమార్ చోటు దక్కడం రాష్ట్ర ప్రగతికి మలుపు

### బిజెపి రాష్ట్ర యువనాయకులు జై. భారత్‌రెడ్డి



ఓబులవారిపల్లి మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కోటమి బిజెపి సీనియర్ నాయకులు బిజెపి జాతీయ కార్యదర్శి తొలిసారిగా ఎమ్మెల్యే అభ్యర్థిగా అనంతపురం ధర్మవరం నియోజకవర్గం నుండి పోటీ చేసి తొలిసారిగా గెలుపొందిన శాసనసభ్యులు సత్య కుమార్ యాదవ్‌కి వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా ఏపీ క్యాబినెట్లో చోటు దక్కడం హర్షించదగ్గ విషయమని బిజెపి రాష్ట్ర యువ నాయకులు జై భారత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా జై భారత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఉత్తర ప్రదేశ్ బీహార్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో ఇన్‌చార్జిగా బాధ్యతలు వ్యవహరించి పార్టీ బలోపేతానికి కృషి చేసి అండమాన్ నికోబార్ దీవుల్లో ను జాతీయ భారతీయ జనతా పార్టీ విజయానికి నిర్విరామంగా కృషి చేసినటువంటి నాయకుడు అంకితభావంతో కష్టపడి పని చేసే నాయకుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఆరోగ్య శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించడం రాష్ట్ర ప్రగతికి దోహదపడుతుందని అబిప్రాయం వ్యక్తం చేస్తారు.

# శాంతియుత వాతావరణంలో బక్రీద్ పండుగ జరుపుకోవాలి

### సి.ఐ.రామక్రిష్ణారెడ్డి



కమలాపురం, మేజర్‌న్యూస్. బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని కమలాపురం మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసు కోకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని సి.ఐ.రామక్రిష్ణారెడ్డి తెలిపారు. శనివారం తమ కార్యాలయంలో సూర్య విలేకరి కలువగా సి.ఐ.రామక్రిష్ణారెడ్డి మాటాడుతూ ప్రశాంత వాతావరణంలో జూన్ 17వ తేదీన ముస్లిం సోదరసోదరీమణులు సంతోషంగా జరుపుకోవాలని ఆయన తెలిపారు. ఆవులను వధించినా, అక్రమంగా తరలించినా కఠినచర్యలు తీసుకుంటామని తెలిపారు. అన్ని మసీదుల వద్ద పారిశుద్ధ పనులను సక్రమంగా చేపట్టాలని ఆయన అన్నారు. అంతేకాకుండా రోడ్డు భద్రతా నియ మాలను కూడా పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన తెలిపారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేసిన కఠిన చర్యలు ఉంటాయన్నారు. ముస్లిం మతపెద్దలు బక్రీద్‌ను దృష్టిలో పెట్టుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సహకరించాలని అయన కోరారు.

# బక్రీద్, నాగారపమ్మ తిరుణాల ప్రశాంతంగా జరుపుకోవాలి

### ఎస్సై ఎస్.కె.ఎం హుస్సేన్



సుండుపల్లి మేజర్ న్యూస్ సుండుపల్లి బక్రీద్ పండుగను మత సామరస్యంతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్సై ఎస్.కె.ఎం హుస్సేన్ పేర్కొన్నారు. శనివారం సుండుపల్లి పోలీస్ స్టేషన్లో బక్రీద్ పండుగ, నాగారపమ్మ తిరుణాల సందర్భంగా ముస్లిం మతపెద్దలు, చాందిని బండ్లు కట్టే భక్తులతో శాంతి సమావేశం నిర్వహించారు. 17న బక్రీద్ పండుగను, నాగారపమ్మ తిరుణాల ఉండడం వలన ప్రశాంత వాతావరణం లో సంతోషంగా జరుపుకోవాలన్నారు. ఆవులను వధించరాదని, అలా చేయడం నేరం అలా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. తిరుణాలలో గొడవలు సృష్టిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. చాందిని బండ్లు కట్టేవారు తప్పని సరిగా అనుమతులు తీసుకోవాలని ఆదేశించారు.

# జులై 13 వరకు క్యాన్సర్ స్క్రీనింగుపై శిక్షణ కార్యక్రమం

మదనపల్లె,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లాలో ప్రస్తుతం నాన్-కమ్యూనికేబుల్ డిసీజెస్ ప్రోగ్రామ్ కింద మదనపల్లె ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో మెడికల్ ఆఫీసర్లు,సీహెచ్‌ఓలు/ఎంఎల్ హెచ్ పీలు మరియు ఏఎన్ఎంలకు క్యాన్సర్ స్క్రీనింగ్ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా శనివారం సంబంధిత అధికారులు మాట్లాడుతూ జూన్ 13,2024న ప్రారంభమైన ఈ కార్యక్రమం జూలై 13,2024 వరకు కొన సాగుతుందన్నారు. జిల్లా ఆసుపత్రి మదనపల్లె, ఏరియా ఆసుపత్రి పీలేరు, రాజంపేట రాయచోటిలో శిక్షణా తరగతులు జరుగుతున్నా యన్నారు. అన్నమయ్య జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ ఆధ్వర్యంలో డిఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ కొండయ్య, జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎం.శివప్రతాప్ నేతృత్వంలో ఈ కార్యక్రమం జరుగుతోందని వెల్లడించారు.